పత్రికాప్రకటన కాకినాడ మార్చి 21, 2020

- **కరోనా పై జిల్లా యంత్రాంగ అప్రమత్తం**
- **విదేశాల నుండి వచ్చిన 17 వందల మందిని గుర్తించి చికిత్స కేంద్రాలకు తరలింపు**
- **అనుమానిత లక్షణాలుంటే వెంటనే కాల్ సెంటర్ కు సమాచారం అందించాలి.**
- **బొమ్మూరులో 125 పడకల ప్రత్యేక ఐసో లేషన్ వార్డు.**
- **ఆదివారం ప్రధాని ప్రకటించిన జనతా కర్ఫ్యూను విధిగా పాటించాలి.**
- **ఉగాది ఉత్సవాలపై దేవాదాయ , రెవెన్యూ , పోలీస్ ప్రత్యేక పరిరక్షణ.**
- **మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో జరిగే సంతలు , జాతరలు నిషేదం .**
- **డివిజనల్ పోలీస్, రెవెన్యూ శాఖలతో ప్రత్యేక టాస్క్ ఫోర్స్ కమిటీలు.**
- **గ్రామ సచివాలయల స్థాయిలో పరిశుభ్రతకు ప్రత్యేక ఏర్పాట్లు.**
- **జిల్లాలో అన్ని వైద్యశాలలు 24 గంటలు పనిచేస్తాయి.**
- **డాక్టర్లు , సిబ్బంది పనిచేసే ప్రధాన కేంద్రాల్లోనే ఉండాలి.**
- **వ్యక్తిగత పరిశుభ్రతపై దృష్టి సారించాలి.**
- **సామాజిక దూరం వ్యక్తికి వ్యక్తికి మధ్య ఒక మీటరు దూరం పాటించాలి.**
- **ప్రత్యేక పారిశుధ్యపనులు శనివారం మధ్యహ్నాం నుండి ప్రారంభం – జిల్లా కలెక్టరు డి.మురళీధర్ రెడ్డి.**

కరోనా వైరస్ ప్రభావం లేకుండా జిల్లా యంత్రాగం అప్రమత్తమయినట్లు జిల్లా కలక్టర్ డి.మురళీధర్ రెడ్డి తెలిపారు. శనివారం కలక్టర్ కార్యాలయ సమావేశపు మందిరంలో జాయింట్ కలక్టర్ జి.లక్ష్మిశ తో కలిసి కరోనా వైరస్ పై క్షేత్రస్థాయి అధికారులతో కలక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలక్టర్ మాట్లాడుతూ ముఖ్యంగా విదేశాల నుండి వచ్చే వారినుండి ఈ వైరస్ ప్రభలుతుందన్నారు. జిల్లాకు ఈ మద్యకాలంలో 17వందల మంది ఇతర దేశాల నుండి జిల్లాకు రావడం జరిగిందని వీరిలో ఇటలీ, దుబాయి దేశాల నుండి వచ్చినవారున్నారు. వీరిలో 25మందిని అనుమానితు కేసులుగా గుర్తించడం జరిగిందన్నారు. ఈ వైరస్ ప్రభలకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవడం జరిగిందని, ముఖ్యంగా ఉగాది పండుగ సందర్భంగా ఎటువంటి ఆర్భాటాలు లేకుండా దేవాదాయ, రెవెన్యూ, పోలీస్ అధికారులు పరివేక్షిస్తారన్నారు. గుడులు, దేవాలయాల్లో ఉగాది వేడుకలు సందర్భంగా కేవలం పూజారులు మాత్రమే పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారని, భక్తులకు దర్శనముండదన్నారు. భక్తులు తమ,తమ ఇళ్లల్లోనే పూజాధి కార్యక్రమాలు నిర్వహించుకోవాలన్నారు. ఇప్పటికే ప్రభుత్వాదేశాల మేరకు డివిజన్ స్థాయిలో ఆర్.డి.ఓ, డిఎస్పి, డిప్యూటీ డిఎమ్ అండ్ హెచ్ఓ, డివిజనల్ పంచాయితీ అధికారులు, తదితరులతో టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ముఖ్యంగా బహిరంగ ప్రదేశాలు, పార్కులు, ఆటస్థలాలు, తదితర ప్రాంతాల్లో ప్రజలకు అనుమతి లేదన్నారు. భారత ప్రధాని ప్రకటించిన జనతా కర్ఫ్యూను సంపూర్ణంగా అమలుపరచే విధంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఆదివారం రోజున సిబ్బందిని విధులకు పిలువ వద్దని కలక్టర్ అధికారులకు పలు సూచనలు చేసారు. పాలు, కూరగాయలు వంటి నిత్యవసర వస్తువులను ముందస్తు గానే కొనుగోలు చేసుకోవాలన్నారు. మాల్స్, సినిమా థియేటర్లు మూసివేయడం జరుగుతుందన్నారు. శనివారం సాయంత్రం నుండి అన్ని ప్రధాన కూడళ్లతో పాటు బహిరంగ ప్రదేశాల్లో సోడియం హైపోక్లోరైడ్ తో పాటు బ్లీచింగ్ పౌడరును వెదజల్లడం జరుగుతుందన్నారు. దీని వలన కరోనా వైరస్ ప్రభలే అవకాశం వుండదని ప్రజలందరు సహకరించాలని కలక్టర్ తెలిపారు. విదేశాల నుండి వచ్చిన వారిని తప్పనిసరిగా 14రోజులపాటు ఐసోలేషన్ వార్డుల్లో వుంచడం జరుగుతుందన్నారు. వ్యాధి లక్షణాలుండి బయట తిరగడం, బంధువులు ఇళ్లకు వెళ్లడంలాంటి పట్ల అప్రమత్తంగా వుండే విధంగా దీనిపై పోలీస్ లు, అంగన్ వాడీ, ఆశా వర్కరులు నిరంతరం పరివేక్షిస్తుండాలన్నారు.

డిఎమ్ అండ్ హెచ్ఓ డా.పి.సత్యసుశీల మాట్లాడుతూ ఏమైనా అనుమానత కేసులుంటే కంట్రోల్ రూమ్ కు సంప్రదిస్తే ప్రత్యేక ర్యాపిడ్ యాక్షన్ టీమ్ పంపడం జరుగుతుందన్నారు. డాక్టర్లు 24గంటలు అందుబాటులో వుంటారని ఆరోగ్యకేంద్రాల్లో పనిచేసే సిబ్బంది తాము పనిచేస్తున్న హెడ్‌క్వార్టర్ లోనే నివాసం ఉండాలన్నారు. డాక్టరులందరు అప్రమత్తంగా వుండి ఏమైన అనుమానిత కేసులు వస్తే వారిని 14రోజులు పాటు ఐసోలేషన్ వార్డులో వుంచే విధంగా తగిన విధంగా పనిచేయాలని డాక్టర్లకు పలు సూచనలు చేసారు.

జిల్లా పంచాయితీ అధికారి నాగేశ్వర నాయక్ మాట్లాడుతూ గ్రామస్థాయిలో వ్యక్తులు సామాజిక దూరం పాటించే విధంగా అవగాహన కల్పిస్తున్నామన్నారు. ప్రత్యేక పారిశుద్యపనులు చేపడుతూ నూటికి నూరు శాతం అన్ని ప్రాంతాల్లో బ్లీచింగ్ చల్లడం చేస్తున్నామన్నారు. గ్రామాల్లో స్థానికంగా జరిగే జాతరులు, సంతలు లాంటివి జరుగకుండా తగిన చర్యలు తీసుకోవాలని క్షేత్రస్థాయి అధికారులకు సూచించారు.

జాయింట్ కలక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు బాధ్యతగా వుండాలని, మేము ఆరోగ్యంగా వున్నామనే భావన లేకుండా సామాజిక స్పృహతో వుండాలన్నారు. సోషల్ మీడియాలో వస్తున్న విషయాల పట్ల అప్రమత్తంగా వుండాలని కరోనా వైరస్ పై ప్రభుత్వం ఎప్పటికప్పుడు పరివేక్షణ చేస్తుందని తెలిపారు.

( సమాచార శాఖచే జారీ)